# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 336 పేజీలు - 6 శనివారం 26 అక్టోబర్ 2024


## ఢిల్లీకి బయర్దేరిన తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25 :** తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ పర్యటన కోసం బయలుదేరారు. ఇవాళ, రేపు ఆయన దేశ రాజధానిలో పర్యటించనున్నారు.ఏఐసీసీ పెద్దలతో ఆయన సమావేశం అవుతారని తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై పార్టీ పెద్దలతో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా, శనివారం వీహెచ్ పుస్తక ఆవిష్కరణలోనూ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొననున్నారు.





- హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి
- సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25 :** మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రంగా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేస్తాం. దేశం

వివరాలు 2లో

# మూసీ పునరుజ్జీవం.. బాపూ ఘాట్ అభివృద్ధి

# సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నాం: బిజెపి



- మూసీ గురించి రేవంత్‌కు.. ఏం తెలుసు?
- బాధితులకు అండగా మేమున్నాం.
- మూసీ పరివాహక ప్రాంతంలోనే నివాసం ఉంటాం
- అప్పు తెచ్చి మూసీ పునరుజ్జీవం అవసరమా?
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం
- బీజేపీకి లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు కొత్తేం కాదు
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- మూసీ బాధితులకు అండగా ఉంటామన్న ఈటల
- ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25 :** అసలు మూసీ పరివాహక ప్రాంతం గురించి ముఖ్యమంత్రికి ఏం తెలుసని కేంద్ర బొగ్గు గనుల శాఖ కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరా పార్క్‌లోని ధర్నా చౌక్ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాధితులతో కలిసి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ పేదలకు ప్రభుత్వాలే ఓటరు కార్డులిచ్చాయని, రోడ్లు, కరెంట్ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాయని, ఇప్పుడు ఉన్నట్లుండి వాళ్ల ఇళ్లు కూల్చేస్తామనడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.**సీఎం సవాలు స్వీకరిస్తాం..** సీఎం సవాలు స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మూసీ ప్రజల ఇళ్లను కాపాడడం కోసం నదీ పరివాహక ప్రాంతంలో ఉండటానికైనా తాము సిద్ధమేనని కిషన్ రెడ్డి అన్నారు. పేదల ఇళ్లు కూల్చేస్తే చంచల్‌గూడ జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా

వివరాలు 2లో



## కరెంటే ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

- కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు
- ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి
- ఇఆర్‌సి బహిరంగ విచారణలో కెటిఆర్ వినతి

**తొలి అక్షరం/రాజన్నసిరిసిల్ల,అక్టోబర్ 25 :** కరెంట్ ఛార్జీల పెంపు కారణంగానే తెలంగాణ ఉద్యమం పుట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆనాడు ఛార్జీలు పెంచితేనే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టారని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అదే పరిస్థితి

వివరాలు 2లో




## హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25:** హైదరా బాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపాయి. హైదరాబాద్ కమిషనరేట్స్ పరిధిలో రెండు డ్రగ్స్ ముఠాలను పోలీసులు అరెస్ట్ చేశారు.హెచ్ న్యూ పోలీస్ ఆపరేషన్‌లో డ్రగ్స్ పెడ్లర్స్ పట్టుబడ్డారు. విదేశీయుడు సహా ముగ్గురు డ్రగ్స్ పెడ్లర్స్‌ను అదుపులోకి తీసుకున్నారు. హుమాయిన్ నగర్‌లో 50 గ్రాముల MDMAను స్వాధీనం చేసుకున్నారు. కంచన్ బాగ్‌లో 80 గ్రాముల MDMA, 10 గ్రాముల LSD స్వాధీనం చేసుకున్నారు. రూ.20.75 లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ పట్టివేతకు సంబంధించి మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశం నిర్వహించనున్నారు.

## బెటాలియన్ కానిస్టేబుళ్లకు ఊరట..




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25 :** బెటాలియన్ పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబాల పోరాటం ఫలించింది. ఎట్టకేలకు దిగొచ్చిన ప్రభుత్వంలో గతంలో ఇచ్చిన జీవోను తాత్కాలికంగా నిలిపివేసింది.ఈ మేరకు స్పెషల్ అదనపు డీజీపీ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సెలవుల విషయంలో తెలంగాణ బెటాలియన్ కానిస్టేబుళ్లకు ఊరట లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బెటాలియన్ కానిస్టేబుళ్లు 15 రోజులకు ఒకసారి సెలవుపై వెళ్లే అవకాశం ఉండేది. కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను మార్చి కొత్త లీవ్ మాన్యువల్ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కొత్త జీవోను విడుదల చేసింది. దీని ప్రకారం ఇప్పటివరకు 15 రోజులకు ఒకసారి ఇంటికి వెళ్లిన కానిస్టేబుళ్లు.. ఇకపై 26 రోజులకు ఒకసారి ఇంటికి వెళ్లాల్సి వస్తుంది. ఈ మ్యాన్యువల్పై బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు బెటాలియన్ల ముందు ధర్నా చేయగా.. ఇవాళ సెక్రటేరియట్ ముట్టడికి కూడా యత్నించారు. దీంతో రేవంత్ సర్కార్ దిగొచ్చి ఆ జీవోను తాత్కాలికంగా నిలిపివేసింది.

## ఆధార్ కార్డు వయసును నిర్ధారించే ప్రామాణిక పత్రం కాదు: సుప్రీంకోర్టు




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25 :** ఒక వ్యక్తి వయసు నిర్ధారణకు పాఠశాల ధ్రువీకరణ పత్రాలను ప్రామాణికంగా తీసుకోవాలని, ఆధార్ కార్డు ఆధారంగా నిర్ణయానికి రాకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఆధార్ కార్డును ప్రామాణిక పత్రంగా భావిస్తూ పంజాబ్, హరియాణా హైకోర్టు వెలువరించిన తీర్పును గురువారం కొట్టివేస్తూ జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఈ విషయాన్ని వెల్లడించింది. రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి తరపు కుటుంబానికి నష్టపరిహారాన్ని నిర్ణయించే క్రమంలో ఆధార్ కార్డులోని తేదీని హైకోర్టు ప్రామాణికంగా తీసుకుంది. దీనివల్ల నష్టపరిహారం మొత్తం తగ్గిపోవడంతో బాధిత కుటుంబం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ జారీ చేసిన సర్క్యులర్, కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార శాఖ ఇచ్చిన ఆఫీస్ మెమో కూడా ఆధార్ కార్డును వయసు నిర్ధారణ పత్రంగా భావించరాదని పేర్కొన్న విషయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది.



రాష్ట్రంలోనే సొంతంగా సీడ్ గార్డెన్: మంత్రి తుమ్మల

2లో

జీవన్‌రెడ్డి అనుచరుడి హత్య కేసులో నిందితుడికి రిమాండ్

2లో

## సిజెఐగా జస్టిస్ ఖన్నా నవంబర్ 11న ప్రమాణం

- ఆరు నెలలపాటు పదవిలో కొనసాగునున్న ఖన్నా



2లో

## ప్రజావాణికి మొత్తం 509 దరఖాస్తులు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 509 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 200, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 76, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 35, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 5, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## మంత్రి కొండా సురేఖకు కోర్టు కీలక అదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25:** మంత్రి కొండా సురేఖపై కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. భవిష్యత్తులో అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని కొండా సురేఖను న్యాయస్థానం ఆదేశించింది.కేటీఆర్పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నగవర్నర్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. ప్రధానాలయంలోని ధ్రువమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆ తర్వాత ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామి, లక్ష్మీ తాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. గవర్నర్కు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ ఈవో రమాదేవి అందజేశారు. అంతకుముందు గవర్నర్కు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ స్వాగతం పలికారు.

## హెచ్‌సిఎస్‌సి సదస్సుకు ముఖ్యఅతిథిగా ఐటి మంత్రి శ్రీధర్ బాబు...



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25:** హ్యాక్-2.0 పేరుతో నవంబర్ 6న జరగనున్న హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ నిర్వహిస్తున్న వార్షిక సైబర్ సెక్యూరిటీ, అవగాహన సదస్సు (హెచ్ సిఎస్ సి)లో ముఖ్య అతిథిగా పాల్గొనాల్సిందిగా ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుని పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్, ఆ సంస్థ సెక్రటరీ జనరల్ శేఖర్ రెడ్డిలు ఆహ్వానించారు. హైదరాబాద్ సిటీ పోలీసులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తీరును కమిషనర్ ఈసందర్భంగా మంత్రికి వివరించారు.

## రాష్ట్రంలోనే సొంతంగా సీడ్ గార్డెన్: మంత్రి తుమ్మల



**తొలి అక్షరం/ఖమ్మం,అక్టోబర్ 25:** రాష్ట్రంలో సొంతంగా సీడ్ గార్డెను ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని, అందుకు ఎఫ్ జీవీ కంపెనీ సహకారం కూడా కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మలేషియా పర్యటనలో ఉన్న మంత్రి గురువారం ఎఫ్జీవీ కంపెనీ నిర్వహిస్తున్న సీడ్ గార్డెన్, నర్సరీలతో పాటు ఆధునాతన పద్దతుల్లో నిర్వహిస్తున్న విత్తన మలేషియాలోని సీడ్ గార్డెన్న పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల కేంద్రాన్ని సందర్శించి, ఆ కంపెనీ ప్రతి నిధులతో మాట్లాడారు. ఇప్పటికే ఎఫ్ జీవీ కంపెనీ నుంచి తెలంగాణకు సీడ్ లింగ్స్ను తెప్పించామని, భవిష్యత్తులో రాష్ట్రంలోనే సొంతంగా సీడ్ గార్డెన్ ఏర్పాటు చేస్తామని, అందుకు సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కంపెనీ ప్రతినిధులు సీడ్గార్డెన్ ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.

# సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నాం: బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నామని చెప్పారు. మూసీ సుందరీకరణ ముఖ్యమా? కాలనీలకు రోడ్లు ముఖ్యమా? గ్రేటర్ మున్సిపాలిటీకి, వాటర్ బోర్డుకు, వీధి లైట్ల కోసం నిధులు లేవు గానీ, లక్షా 50 వేల కోట్లు అప్పు తెచ్చి మూసీ సుందరీకరణ అవసరమా..? అని ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్, మెట్రో స్టేషన్ పరిస్థితి ఏంటి..? మూసీ పక్కన ఏళ్లుగా ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ముందా..? పేదలపై ప్రతాపం ఎందుకు చూపిస్తున్నారు? అని కిషన్ రెడ్డి నిలదీశారు.**బీజేపీకి లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు కొత్తేం కాదు...** బీజేపీకి లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు కొత్తేం కాదని, పేదల కోసం ఎంతవరకైనా పోరాడతామని, అవసరమైతే రాష్ట్రాన్ని దిగ్బంధిస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మూసీ సుందరీకరణకు లక్షన్నర కోట్లు ఎందుకని బండి సంజయ్ ప్రశ్నించారు. మోడీ సబర్మతి రివర్ ఫ్రంట్‌ని రూ.7 వేల కోట్లలో కట్టారని, వేల కిలోమీటర్ల పరిధిలో నిర్వహిస్తున్న నమామి గంగే ప్రాజెక్ట్ కు కేవలం రూ.40 వేల కోట్లేనని, కానీ మూసీకి మాత్రం దేశంలోనే అత్యధికంగా నిధులు ఖర్చుచేయడం ఏంటని నిలదీశారు. బీఆర్ఎస్ ఏక్ నిరంజన్ పార్టీ అని అంతా ఒక్కడిగా నడిచిందని, . కాంగ్రెస్ లో అందరూ ముఖ్యమంత్రులే అని, ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు మీడియా ముందు మాట్లాడుతున్నారని అన్నారు. అందుకే కాంగ్రెస్ పెద్ద డ్రామా కంపెనీలా తయారైంది అంటూ బండి సంజయ్ విమర్శించారు.**మూసీ బాధితులకు అండగా...** మూసీ బాధితులకు అండగా, వారి పక్షాన పోరాడటానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ముందడుగు వేస్తున్నామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా కూల్చివేతలు, మూసీ కూల్చివేతలతో పేదలకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా పేదల కన్నీళ్లతో రాష్ట్రం కకావికలమవుతోందన్నారు. అందుకే బాధితులందరికీ బీజేపీ తరపున ప్రతి నాయకుడూ పోరాటానికి సిద్ధమయ్యామని తెలిపారు.

# కరెంటే ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

(మొదటి పేజీ తరువాయి)

తేవటం శోచనీయమని అన్నారు. ఈఆర్సీ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేకూర్చే ప్రతిపాదనలను తిరస్కరించాలని మిమ్మల్ని కోరుతున్నా అని అన్నారు. విద్యుత్ వ్యాపార వస్తువుగా చూడవద్దని.. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా భావించాలని కోరారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని సెస్ అనేది చాలా ప్రతిష్టాత్మక సంస్థ అని కేటీఆర్ తెలిపారు. దేశంలో సహకార రంగంలో ఉన్న చాలా తక్కువ విద్యుత్ సంస్థల్లో సెస్ ఒక్కటి అని చెప్పారు. మా నేతృత్వంలోని ఇక్కడి సెస్ పాలక వర్గం బ్రహ్మాండంగా పనిచేస్తోందని అన్నారు. డిస్కంలతో పోల్చితే మా సెస్ పనితీరు 100 శాతం మెరుగు అని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. గతంలో సెస్ ను రాష్ట్ర ప్రభుత్వంలోని సంస్థల్లో కలపాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రాంత వాసులు వ్యతిరేకించారని గుర్తుచేశారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచాలని.. 7.5 హెచ్‌పీకి సబ్సిడీ ఇవ్వాలని కోరారు.గతంలో ఎన్‌పీసీడీఎల్ సగటు ధర నిర్ణయించేదని.. కానీ ఆ తర్వాత బల్క్ సప్లయ్ టారిఫ్ ఆధారంగా నిర్ణయిస్తోందని.. సర్ ఛార్జీ కూడా అమలు చేస్తున్నారని తెలిపారు. సెస్ ను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిపుష్టమైన సబ్సిడీ ఇస్తూ ఎప్పటికప్పుడు ఆ డబ్బు ప్రభుత్వం నుంచి సంస్థకు వచ్చే విధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత శాసనసభ్యునిగా నేతన్నల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాడు మనం తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. పారిశ్రామికవేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిరా పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి ఉండేదని.. మరోవైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కూడా పవర్ లూమ్ పరిశ్రమ కరెంట్‌తోనే ముడిపడి ఉందన్నారు. ఇక్కడ కూడా కరెంట్ లేక ఎంతో మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమని అన్నారు. డిస్కమ్ లంటే డిస్ట్రిబ్యూషన్ సంస్థలే తప్ప ఖజానాకు కంట్రిబ్యూషన్ చేసే కంపెనీలు కాదని సూచించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదు.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రమని అన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. అదనపు ఆదాయం కోసం.. 18 వేల కోట్ల అదనపు భారం మోపాలన్న కాంగ్రెస్ సర్కారు ఆలోచనే ప్రజా వ్యతిరేకమైనదని విమర్శించారు. విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన చార్జీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు. వివిధ కారణాలు చెప్పి 963 కోట్లు అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేయాలనుకోవటం సరికాదని హితవు పలికారు. ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా తక్షణం రూ. 12 వందల కోట్లు పెంచుకోవటంతో పాటు డిస్కంలు చేసిన 9 ప్రతిపాదనలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్నపుడు పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజల మీద ఒక్క రూపాయి భారం వేయలేదని కేటీఆర్ గుర్తుచేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్ట్ ఉచితంగా నీళ్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి భారం వేయలేదని అన్నారు. ఇప్పుడు డిస్కంలు చేసిన ప్రతిపాదన పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉందని విమర్శించారు. ఈ ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. 11కేవీ, 33కేవీ, 220 కేవీ కింద నడిచే పరిశ్రమలకు సంబంధించి అన్నింటిన ఒకే కేటగిరీ లోకి తీసుకురావడం అసంబద్ధమని తెలిపారు. అదానీ ఒక ఫ్యాక్టరీ పెడితే వారికి వర్తించే కేటగిరీనే మా సిరిసిల్లలో సాంచాలు నడిపే పరిశ్రమకు ఉంచాలనుకోవటం హేతుబద్ధమైన నిర్ణయం కాదని అన్నారు. పరిశ్రమలకు సంబంధించి కరెంట్ ను అన్నింటిని ఒకే గాటున కట్టడమంటే సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లే అని అన్నారు. ఈ విధమైన కుట్ర చేస్తూ చిన్న పరిశ్రమలకు రాయితీ ఇవ్వకుండా ఉండే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కుంటు పడిందని.. చాలా పరిశ్రమలు తరలిపోతున్నాయని తెలిపారు. ఇంకా ఛార్జీలు పెంచితే పరిశ్రమలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు బేంబేలెత్తేపోతాయని తెలిపారు. కుటీర, చిన్న, పెద్ద పరిశ్రమలను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిస్కంలు చేసిన ప్రతిపాదనలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 12 వందల కోట్లు భరించిందని.. ఈ ప్రభుత్వం ఎందుకు భరించదని కేటీఆర్ ప్రశ్నించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తిడి తెచ్చినా తాము అంగీకరించలేదని తెలిపారు. 10 హెచ్ పీ వరకు సిరిసిల్ల నేతన్నలకు సబ్సిడీ ఇచ్చామన్నారు. నాయి బ్రహ్మణులు, రజకులకు, ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత విద్యుత్ ఇచ్చే ప్రయత్నం చేశామని తెలిపారు. పదినెలలకే ఎందుకు ఛార్జీలు పెంచే ప్రయత్నం చేస్తున్నారని నిలదీశారు.

## మూసీ పునరుజ్జీవం..బాపూ ఘాట్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరపున గొంతుక అసెంబ్లీలో వినిపించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు.కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం ఆరోపించారు.

## జీవన్రెడ్డి అనుచరుడి హత్య కేసులో నిందితుడికి రిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 25 :** జగిత్యాలలో ఎమ్మెల్సీ టి.జీవన్రెడ్డి అనుచరుడు మారు గంగారెడ్డి హత్య కేసులో నిందితుడు బత్తిని సంతోష్ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు జగిత్యాల ఎస్పీ అశోక్కుమార్ తెలిపారు.జగిత్యాల గ్రామీణ మండలం జాబితాపూర్లో ఈ నెల 22న ఉదయం 8 గంటల ప్రాంతంలో బైక్పై ఇంటికి వెళుతున్న గంగారెడ్డిని అదే గ్రామానికి చెందిన బత్తిని సంతోష్ కారుతో ఢీకొట్టి కత్తితో దారుణంగా పొడిచి హత్య చేశాడు. ఈ కేసు జగిత్యాలలో సంచలనం సృష్టించగా.. జగిత్యాల రాజకీయాల్లో అలజడి రేగింది. హత్యకు నిరసనగా ఎమ్మెల్సీ జీవన్రెడ్డి దాదాపు 3 గంటల పాటు జగిత్యాల పాత బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో జిల్లా ఎస్పీ అశోక్కుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. నిందితుడి వెనుక ఎవరైనా ఉండి ఉంటారని, రాజకీయ హత్యగా కుటుంబ సభ్యులు ఆరోపించారు. అయితే ఎట్టకేలకు నిందితుడిని శుక్రవారం రిమాండ్కు తరలించారు.హత్యకుగల కారణాలను పరిశీలిస్తే సంతోష్ కుటుంబానికి సంబందించిన భూ వివాదాల్లో గంగారెడ్డి తలదూర్చుతున్నాడని గతం నుంచి సంతోష్కు కోపం ఉంది. 2020లో సంతోష్పై అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ కేసు పెట్టించింది కూడా గంగారెడ్డేనని కోపంతో ఉన్న సంతోష్ 15 రోజుల క్రితం కేసు రాజీకోసం గంగారెడ్డితో మాట్లాడాడు. అప్పుడు ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో కసిపెంచుకున్న సంతోష్ పథకం ప్రకారం గంగారెడ్డిని హత్య చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడి వెనుక ఇంకా ఎవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు కొనసాగుతుందని ఎస్పీ వివరించారు.

## సిజెఐగా జస్టిస్ ఖన్నా నవంబర్ 11న ప్రమాణం

● ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 25 :** భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలంఆరు నెలలు మా÷-తరమే పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

## ఎనుమాముల మార్కెట్లో పత్తి రైతుల ఆందోళన

**తొలి అక్షరం/వరంగల్,అక్టోబర్ 25 :** వరంగల్ జిల్లాలో పత్తి రైతులు ఆందోళన బాటపట్టారు. ఆరుగాలం శ్రమించి పంటలు గిట్టుబాటు ధరలు కల్పించడంలేదని కడుపు మండిన రైతన్నలు ఉద్యమ బాట పట్టారు. పత్తి ధర తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధర తగ్గిందని రైతులు ఆందోళనకు దిగారు. మార్కెట్‌లోని ఖరీదుదారులు పత్తికి తక్కువ ధర నిర్ణయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. మార్కెట్ కార్యదర్శి నిర్మల రైతు సంఘాల ప్రతినిధులు, ఖరీదుదారులతో చర్చలు జరుపుతున్నారు.

## గద్దే వెంకటేశ్వర్లు కుటుంబంను పరమర్శించిన ఎంఎల్‌సి, సత్యవతి రాథోడ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 25:** మహబూబాబాదో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన గద్దె వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి, ఎంఎల్‌సి సత్యవతి రాథోడ్.., బిఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్నగౌడ్.

## జవాన్ మనుమరాళి 21 రోజు ఫంక్షన్‌కు హాజరు అయిన సిపిఐ అజయ్ సారథి రెడ్డి



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్,అక్టోబర్ 25** మహబూబాద్ మున్సిపాలిటీ కొత్త బజార్ జవాన్ శ్రీనివాస్ మనవరాలు 21 డే ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మానుకోట ప్రజాయుద్ధనౌక బి అజయ్ సారధి రెడ్డి చిత్రంలో రేషపల్లి నవీన్ ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అప్పల్ రావుపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ ఊడుగుల.అశోక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరంలాంటిదని అన్నారు.లబ్ధిదారులైన ఎలికట్టె.అశ్విని శ్రీనివాస్,నలిమెల.వనమ్మకు చెక్కులు అందజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎలికట్టె. శ్రీకాంత్, యాసం. హరికృష్ణ, నాయకులు యాకూబ్,బీరం.రమేష్, కదిరె.సురేష్, క్రాంతి, ఆదేపు. శ్రీనివాస్,వడ్డె.యాకాంబ్రం, యాకయ్య,కుమార్,రమేష్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండల కేంద్రానికి చెందిన దివ్యాంగులకు శుభవార్త




**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొన్న మండలం కేంద్రంలోని టీ జి ఎస్ ఆర్ టి సి నర్సంపేట డిపో వారు 26/10/2024 న వికలాంగులకు బస్సు పాస్ రెన్యువల్ చేయుటకు ఉదయం 8:30 నుండి నుండి1:00 వరకు నెక్కొండ బస్టాండ్ లో క్యాంపు నిర్వహిస్తున్నారు. కావున వికలాంగులు అందరు సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటో,50 రూపాయలు తీసుకొని తప్పకుండా రాగలరు మరియు మహిళా వికలాంగులు కూడా తప్పకుండా రెన్యువల్ చేసుకోగలరు వారికి డీలక్స్ బస్సులో హాఫ్ టికెట్ మరియు పట్టణ ప్రాంతంలో ఉచిత ప్రయాణం కలదు. సంప్రదించగల ఫోన్ నెంబర్ 9989038476.

## సైబర్ నేరాల నుండీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీ నివాస్ నాయక్**



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 25:** పర్వతగిరి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా వాట్సాప్ గ్రూపులో పిఎం ఆవాస్ యోజన పీఎం కిసాన్ ఏపీకే ఆప్స్ రావడం ఓపెన్ చేయగానే మొబైల్ ఫోన్లో హైక్ అయిపోయి వారి అకౌంట్లో లోని డబ్బులు కోల్పోవడం జరిగింది అంతేకాకుండా క్రెడిట్ కార్డులు ఇప్పిస్తామంటూ ప్రజలను మోసం చేస్తూ వారి అకౌంట్లో డబ్బులు కాజేస్తున్నారు ఇలా చేసే సైబర్ నేరగాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1903 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పర్వతగిరి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.

# ఇంకా ఎన్నిరోజులు మాకు ఈ అవస్థ

- రోడ్డు పనులను వెంటనే మొదలు పెట్టాలి గ్రామ సిపిఎం పార్టీ డిమాండ్
- ఎమ్మెల్యే సారు జర నీ దత్తత గ్రామం గుండెపుడి ని చూడు
- రోడ్డు పూర్తిగా డామేజ్ కావడం వల్ల స్కూల్ పిల్లల ఆటోలు బంద్
- కాలికి నడకతో చెరువు కట్ట నుంచి స్కూల్ కి వస్తున్న పిల్లలు
- రాకపోకలకు అంతరాయం వల్ల రెండు గ్రామాలకు తీవ్ర ఇబ్బందులు
- నిమ్మకు నీరు ఎత్తినట్టే ఉన్న నాయకులు అధికారులు
- పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 25:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా గుండెపుడి నుండి బురహన్ పురానికి వెళ్లే రహదారి పూర్తిగా డ్యామేజ్ కావడం జరిగింది ఇది జరిగి కూడా ఇప్పటికీ చాలా రోజులు కావస్తుంది అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు కనీసం రోడ్డు మరమ్మత్తులు చేపట్టలేదు గ్రామంలో ఉన్న నాయకులకి అధికారులకి పలుమార్లు చెప్పిన సమస్యని పట్టించుకునే వారే లేరు అని వాపోయారు బురహాన్ పురం నుంచి గుండెపుడి స్కూల్ కి వచ్చే విద్యార్థులు చిన్న పిల్లలు వారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది ఎందుకంటే ఆటో చెరువు కట్ట వద్దకే వచ్చి పిల్లలని దించడం వలన పిల్లలు కాలినడకతో స్కూల్ వరకు నడుచుకుంటూ రావాల్సిన పరిస్థితి ఏర్పడింది రెండు గ్రామాలకు సంబంధించిన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఎదురైంది మరి ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మందు బస్తాలు కూడా బండి పోకపోవడంతో నెత్తిన మోస్తున్న పరిస్థితి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఆర్ అండ్ బి రోడ్డు సంస్థ వారు ఈ సమస్య మీద దృష్టి పెట్టాలి సమస్యను తక్షణమే పరిష్కరించాలి లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా సమస్య పరిష్కారం కోసం పోరాటం చేయడానికి సిద్ధం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గుండెపుడి సిపిఎం పార్టీ అధ్యక్షులు గుండాగని మధుసూదన్ మరియు కార్యదర్శులు బోడపట్ల రాజశేఖర్ శ్రీనివాస్ రెడ్డి కందాల రమేష్ బయ్య సురేష్ బింగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాలె శాంతమ్మకు ఘనంగా నివాళు లర్పించిన వివిధ పార్టీల ప్రముఖులు





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబరు 25:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, అభ్యుదయ భావాలు కలిగిన ఉమ్మడి కమ్యూనిస్టు పాలేరు ఎమ్మెల్యేగా పోటీ చేసిన కామ్రేడ్ సాలె సుందరయ్య టీచర్ (లేటు ) సతీమణి శాంతమ్మ (78) అకాల మృతి ఆమెకు నలుగురు కొడుకులు బాబు (లేటు) ప్రభాకర్ (లేటు) రవి, సురేష్ ఆమె గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం నాడు రాత్రి పది గంటల సమయంలో స్వర్గస్తులైనారు. ఆమె అంతిమ కార్యక్రమ నిర్వహణ కొరకు స్వహ గ్రామమైన పిండిప్రోలు వారి నివాసంలో పార్థివదేహాన్ని ప్రజల సందర్శన కొరకు ఉంచినారు. ఆమె పార్థీవదేహాన్ని బంధుమిత్రుల తోపాటు, గ్రామస్తులు, వివిధపార్టీల నాయకులు, అటవీశాఖ అధికారులు, సందర్శించి ఆమె పార్థివ దేహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పిండిప్రోలు నుండి ఎదుళ్ల చెరువు వరకు విశేష జనవాహినితో ఆమె అంతిమ యాత్ర సాగి అంతిమ సంస్కారాలు ముగించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీవదేహానికి నివాళులర్పించిన పూర్వ కమ్యూనిస్టు మాజీ సర్పంచ్, ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ నాయకుడు మందడి ఇబ్రాయిల్ సిపిఎం మండల సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు శాంతమ్మ పార్దేవదేహానికి పూలమాలలు వేసినివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ సుందరయ్య సార్ కుటుంబం ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేసి అనేక కష్టాలతో, కొన్ని సంవత్సరాలు అజ్ఞాతవాసంతో పాటు జైలు జీవితాలు గడిపిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ప్రజలకొరకు అజ్ఞాతవాసంలో తన వారసుల్ని కోల్పోయిన ఘటనలు అనేక ఉన్నాయని వారి చరిత్ర చెపితే తరిగేది కాదని ఆయన కుటుంబం కమ్యూనిస్టు పార్టీకి ప్రజలకు ఎనలేని సేవ చేశారని అందుకే వారంటే ప్రజలకు ప్రత్యేకమైన గౌరవాభిమానాలు ఉన్నాయని ఈ సందర్భంగా వారు తెలిపాడు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులతో పాటు సిపిఎం సీనియర్ నాయకులు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కన్నె కంటి నరసయ్య , దొండేటి ఆనందరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు పద్మనాభుల సుధాకర్, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు గ్రామ కార్యదర్శి దొడ్డ లింగస్వామి, పప్పుల ఉపేందర్, పప్పుల ప్రసాదు, కామల్ల వెంకటరత్నం, రామనబోయిన రవి, పిట్టల పాపారావు,నాగటి సురేష్ ఎడ్ల ముత్తయ్య, దొండేటి రామయ్య, పప్పుల చినఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.


## నెక్కొండ గ్రామపంచాయతీ కార్మికునికి 50 కేజీల బియ్యం సాహాయం చేసిన బి ఆర్ఎస్ నాయకులు




**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఇటీవల అనారోగ్యంతో అందుకు గాను నెక్కొండ గ్రామ పంచాయితీ కార్మికుడు ఈదునూరి జంపయ్య కుటుంబానికి నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, వారి యొక్క దశదిన కర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యం వారి కుమారుడు ఈదునూరి రమేష్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈదునూరి వెంకన్న, నెక్కొండ పట్టణ బి ఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి రాజు, నాయకులు వద్దూరి సంపత్, ఈదునూరి శ్రీనాథ్, ఈదునూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనిపించని వైద్యులు

- గ్రామాల్లో కనిపించాల్సిన ఏఎన్ఎంలు ఎప్పుడొస్తారో ఎప్పుడు, వెళ్తారో ఎవ్వరికి తెలియదు
- వైద్యం అందక ఇబ్బంది పడుతున్న రోగులు







**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 25:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్లు వచ్చే సమయం పోయే సమయం ఎవరికీ తెలియదు. మధ్యాహ్నం ఒకటి దాటితే డాక్టర్ ఎవరూ కనిపించరు. ప్రజలు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రికి పోతే అక్కడ వైద్యం జరగడం దేవుడు ఎరుగు కానీ, మేము వెళ్ళినప్పుడు డాక్టర్లే ఉండరు అని ప్రజలు తెలుపుతున్నారు . పల్లె ప్రజలకు సాధారణ చికిత్సలు స్థానికంగానే అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రయోజనమే లేకుండా పోయింది. మండలంలోని వైద్యం అందడం లేదని రోగులు వాపోతున్నారు.మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. దీంతో దూరభారం కావడంతో అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందక ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలకు శ్రీకారం చుట్టింది. కానీ పేద ప్రజలకు వైద్య సేవలు ఏమి అందటం లేదు. కూతవేటు దూరంలో జిల్లా కార్యాలయం ఉన్న ఎవరూ పర్యవేక్షించారు. పల్లె దావఖానలో ఉండాల్సిన డాక్టర్లు మధ్యాహ్నం ఒకటి దాటితే కంటికి కనిపించకుండా పోతారు. గ్రామాలలో ప్రజల పరిస్థితి అడిగి నాథుడే ఉండడు. . ప్రజల ముంగిటే వైద్య సేవలందించాలనే ఆశయంతో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలు ఆశించినంత ఫలితాలు ఇవ్వడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు చేరువలో ఆరోగ్యం అందించడం కోసం ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలు అందని ద్రాక్షలా మారాయి.

## రైతుల పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 25:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం వానాకాలం 2024 పంటల పునః పరిశీలన కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యవసాయ అధికారిని శ్రీమతి ఎన్ విజయనిర్మల పలు పంటల క్షేత్రాలను సందర్శించి రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, ఆమె మాట్లాడుతూ, రైతు సోదరులు ప్రతి సీజన్లో వారు సాగుచేసిన వ్యవసాయ పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులచే నమోదు చేసుకోవాలని వారు సూచించారు, ప్రతి వానాకాలం మరియు యాసంగి సీజన్లో రైతు సోదరులు,తప్పనిసరిగా క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులచే నమోదు చేసుకోవాలని కోరారు.అలా చేయని సమక్షంలో పంట ఉత్పత్తులు అమ్మే సమయంలో రైతు సోదరులకు ఇబ్బందులు కలుగుతాయని,కావున రైతులు విధిగా పంట నమోదు చేయించుకోవాలని వారు సూచించారు, అదేవిధంగా ప్రస్తుతము వానాకాలం మరియు యాసంగి సీజన్లలో సాగు చేసిన పంటలలో వివిధ పరుగులు తెగులను గమనించి, వాటి నివారణ చర్యల మీద పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు గుగులోత్ దసురు నాయక్ ,కేసముద్రం మండల వ్యవసాధికారి బి వెంకన్న , వ్యవసాయ విస్తరణ అధికారి మంగ శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

## ఎపి సిఎంని కలిసిన మానుకోట టిడిపి అభిమానులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 25:**తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుని రాత్రి ఎ పి సచివాలయం లో కలిసిన కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ మాజీఅధ్యక్షులు,మహబూబాబాద్,సుతారపు వెంకటనారాయణ టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి,ప్రెమ్ చంద్ వ్యాస్ టిడిపి మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి,నాయకులు నూకల పుల్లయ్య,నెహ్రు నాయక్, అర్జున్ నాయక్ ఈ సందర్భంగా రామచందర్ రావు బాబు గారకి గత 5 సం.ల.క్రితం చిలకల్లు రాహదారి పై మెటర్ బైక్ యాక్సిడెంట్ కు గురై కాలు,చెయ్యి పడిపోయిన ఎ పి ఎస్ ఆర్ టి సి డ్రైవర్ నూనవత్ వీరబాబు బార్య మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన నూనవత్ తెజశ్వినికి ఎ పి ఎస్ ఆర్ టి సి లో ఎదైన ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వినత పత్రం ఇచ్చారు. నారా చంద్రబాబు నాయుడు 28-7-2022లో పినపాక నియోజకవర్గం లో వచ్చిన వరదప్రాంతాలలో పర్యటించినప్పుడు బురగంపాడు కేంద్రంలో మరణించిన మెక వెంకట నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రకటించిన ఎక్స్ గ్రేషియా ను మరియు27-11-2022 రోజున గుండెపోటుతో మరణించిన తెలుగుదేశం పార్టీ గుండాల టైగర్ గులాం సంథాని ఎం పి టి సి టిడిపి పార్లమెంట్ ప్రదాన కార్యదర్శి కుటుంబానికి ప్రకటించిన సహాయం ను విడుదల చెయ్యాలని కోరారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లను తక్షణమే విడుదల చేయాలి




**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 25:** పెండింగ్‌లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో కాలేజి కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం చేయడం జరిగింది,ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష కార్యదర్శులు చరణ్, అరుణ్ లు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ రాకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా మాలాంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పిల్లలకు చదువు అందని ద్రాక్షగా మారుతుందని తెలిపారు.. ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ల విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అరుణ్,వినయ్,తరుణ్, అన్వేష్,చంటి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమం

● రైతులకు అవగాహనా ఇచ్చిన డి ఈ మధుసూదన్, ఏ ఈ రమేష్ బాబు



**తొలి అక్షరం/పెద్దవంగర, అక్టోబర్ 25:** మండలంలోని వడ్డె కొత్తపల్లి గ్రామ శివారుణ బొత్తల తండా వ్యవసాయ పంట పొలాలలో పొలం బాట కార్యక్రమంలో డి ఈ మధుసూదన్. ఏ ఈ రమేష్ బాబు. పాల్గొని రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రమాదాలు జరగకుండా రైతులకు అవగాహన కల్పించారు డి ఈ మధుసూదన్. మాట్లాడుతూ వ్యవసాయ భూములకు బాయిల దగ్గర ఉన్నటువంటి లైనులు సర్వీస్ తీగలకు అతుకులు లేకుండా ఉండాలని వ్యవసాయ మోటార్లకు స్టార్టర్ల బాక్స్ వాడుకోవాలని మోటార్లకు కరెంట్ షాక్ రాకుండా చూసుకోవాలని ఎర్తు ఉపయోగించుకోవాలని దాని వలన ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు రైతులందరూ వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవడం వలన మోటర్లు తక్కువ కరెంటు వినియోగం అవుతుందని ట్రాన్స్ఫర్ ల పైన అధిక లోడింగ్ పడకుండా ఉంటదని రైతులు నాణ్యమైన విద్యుత్తును వాడుకోవచ్చని అన్నారు రైతులకు ఇంకా ఎలాంటి సహాయం కావాలన్న ఏమైనా ప్రమాదం జరుగుతుందని ముందస్తుగా తెలుసుకున్నవారు విద్యుత్ అధికారులకు తెలియపరచాలి అంతేకాకుండా గృహాలకు సంబంధించి విద్యుత్తు మీటర్లను బిగించుకోవాలన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన 200 యూనిట్లు ఫ్రీ గా ఇస్తున్న కరెంటును గృహ జ్యోతి ద్వారా వచ్చే విద్యుత్తును వినియోగించుకోవాలని అన్నారు డిఇ మధుసూదన్ ఏఈ రమేష్ బాబు విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ లైన్మెన్లు సిబ్బంది పాల్గొన్నారు

## ట్రైనీ ఐఏఎస్ ఐపీఎస్ పర్యటన విజయవంతం

● కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు తీరు పరిశీలన

● గ్రామీణ ప్రజల జీవన విధానం, సమస్యలపై అధ్యయనం

● ఫొటోలు, వీడియోలతో డాక్యుమెంట్

● అనేక విషయాలు తెలుసుకున్నామన్నా శిక్షణ సివిల్ సర్వేంట్లు





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 25:** తిరుమలాయపాలెం మండలంలో ట్రైనీ ఐఏఎస్‌ల బృందాల పర్యటన విజయవంతమైంది. ఐదు రోజుల పాటు జరిగిన ఈ పర్యటన శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది . సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరాతీశారు. గ్రామీణ ప్రజలతొ మమేకమై వారి జీవన విధానం, సంస్కృతీ సాంప్రదాయాలపై అధ్యయనం చేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. శిక్షణ సివిల్ సర్వేంట్లు ఎదుర్కొన్న అనుభవాలు, విశేషాలతో డాక్యుమెంటరీని రూపొందించారు. గ్రామీణ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి వారి సంస్కృతులు, ఆచార వ్యవహారాలు, గ్రామీణ జీవన విధానం, జీవనోపాధి, గిరిజనులు, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతు రుణమాఫీ, ఆసరా పింఛన్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, బియ్యంపై రాయితీ, గొర్రెల పంపిణీ, పోడు భూముల పట్టాలు, రైతుబీమా, విద్యుత్ రాయితీతో పాటు పలు అంశాలు, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామాల్లో పర్యటిస్తూ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లు, పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.గ్రామాల్లో పల్లె ప్రగతిలో చేపట్టిన వైకుంఠధామం, సీసీ రోడ్లు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, హరితహారంలోని మొక్కలు, పల్లె పార్కులు, గ్రీన్ యార్డును పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ఆదివాసులు పండించే పంటలను పరిశీలించి వారు చేసే వ్యవసాయ విధానాన్ని ఫొటోలు, వీడియోలు తీసుకొని డాక్యుమెంట్ చేసి భద్రపరుచుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేయడంతో తమకు భవిష్యత్‌లో చాలా ఉపయోగపడుతుందని వివిధ రాష్ట్రాల శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం సభ్యులు చెబుతున్నారు. ఆదివాసీ జీవన విధానం ప్రభుత్వ పథకాల అమలు అంశాలపై వారి అభిప్రాయాలను ' నమస్తే తెలంగాణ'తో పంచుకున్నారు.చివరి రోజు అయిన శుక్రవారం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.శుక్రవారం నాడు తిరుమలాయపాలెం మండలం నందు శిక్షణ నిమిత్తం వచ్చిన ఐ.ఏ.యస్. / ఐ.పి.యస్. బ్రుందం (6) కు శిక్షణ ఆఖరి రోజు కావడంతో ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ నందు వారికి వీడ్కోలు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతువేదిక, ప్రభుత్వ ఆసుపత్రి, కె.జి.బి.వి. మహిళల విద్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, పోలీసు స్టేషన్ మరియు యం.పి.డి.ఓ. కార్యాలయం లను సందర్శించారు. కె.జి.బి.వి. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.రామక్రిష్ణ, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి సీతారాంరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కె.నరసింహారావు, వైద్య విధాన పరిషత్ సూపర్ డెంట్ కృప ఉషశ్రీ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్.వీరయ్య, లహరి, ఇ.జి.యస్. ఏపిఓ కె.నరసింహారావు, ఐసీడీఎస్ ఏ.సి.డి.పి.ఓ. ఉషారాణి, యం.పి.డి.ఓ. కార్యాలయం పర్యవేక్షకులు శ్రీమతి యం.యస్.యస్. శారద మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిల్లర వ్యాపారస్తులు మార్కెట్ కమిటీ లైసెన్స్ లేకుండా రైతుల యొక్క వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయవద్దు



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 25:** వరంగల్ జిల్లా మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి నెక్కొండ ప్రకటిత ప్రాంతములో కొందరు చిల్లర వ్యాపారస్తులు మార్కెట్ కమిటి లైసెన్స్ లేకుండా రైతుల యొక్క వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయుచున్నట్లుగా తెలియవచ్చినది. ఇట్టి కొనుగోల్లు మార్కెట్ కమిటి చట్టమునకు పూర్తి విరుద్ధము ఈ విధముగా రైతుల వద్ద కొనుగోలు చేయుచున్న చిల్లర వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకోబడును. మరియు రైతు సోదరులకు తెలియపరుచునది ఏమనగా గ్రామాలలో వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయు మద్య దళారులకు మీ వ్యవసాయ ఉత్పత్తులను అమ్మి మోసపోకూడదని తెలియజేయుచున్నాము.మార్కెట్ కమిటి పరిధిలో గల గ్రామాలలో రైతుల వద్ద వారి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయు చిల్లర వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల చట్టము 1966, 7(1) ప్రకారము తీసుకోబడు చర్యలకు బాద్యులగుదురని తెలియజే యుచున్నాము.

## 27న సిపిఎం మండల మహాసభల ముస్తాబవుతున్న అమరవీరుల స్థూపాలతో ఎరుపెక్కిన పిండిప్రోలు







**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 25:** కమ్యూనిస్టుల కంచుకోటఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఈనెల 27న జరిగే సిపిఎం మండల మహాసభల కోసం ముస్తాబైన పిండిప్రోలు అమరవీరుల స్థూపాలతో ఎరుపెక్కి నా స్థూపాలతో కనువిందు చేస్తున్న పిండి ప్రోలు గ్రామం ఈనెల 27వ తారీఖున జరిగే సిపిఎం మండల మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో విస్తృత ప్రసారం నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు మండలంలోని సిపిఎం పార్టీకి కంచుకోటగా ఉన్న పడమటి తండా హైదర్ సాయిపేట పాతర్లపాడు జల్లేపల్లి గోల్ తండా తిప్పారెడ్డిగూడెం కేశవాపురం అజ్మీర తండా తాళ్లచెరువు కొక్కిరేణి ఎర్రగడ్డ గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టారు ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఎన్నో పోరాటాలకు పురిటిగడ్డగా పిండిప్రోలు గ్రామం నిలిచిందని ఎందరో అమరవీరుల రక్తతర్పణంతో ఎరుపెక్కిన పిండిపోలు గ్రామంలో ఈనెల 27న మండల మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ యొక్క మహాసభలకు 500 మంది ముఖ్య కార్యకర్తలు డెలిగేట్స్ హాజరైతున్నట్లు అమరవీరులకు ముందుగా భారీ ప్రదర్శన ఎర్రజెండా కవాతు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమం లో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు బండి రమేష్ బుగ్గవేటి సరళ ఎస్.కె బషీరుద్దీన్ హాజరవుతున్నట్లు తెలిపారు పిండిప్రోలు గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య మల్లు స్వరాజ్యం ఎందరో మహానుభావులు తిరిగిన ఈ గడ్డపై ఈ మహాసభలు నిర్వహించటం చాలా గర్వకారణంగా ఉందని కావున ప్రజలు వారి యొక్క ఆశయ సాధన కోసం ఈ మండల మహాసభలకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మండల కమిటీ సభ్యులు పద్మనాగుల సుధాకర్ పోలె బోయిన ముత్తయ్య దాసరిమహేందర్ పుసులూరి వీరభద్రం బానోతు బాలు భూక్య వెంకన్న పో ట్ల వాసయ్య సోమబోయిన అంజి రావుల విజయ్ పాల్ రెడ్డి దిండు మంగపతి తుళ్లూరు నాగేశ్వరరావు కొత్తపల్లి దామోదర్ రెడ్డి రెంటాల బాలస్వామి చిగురుపాటి ఉపేందర్ సిపిఎం మండల సీనియర్ నాయకులు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొన్నారు.

## బాండ్ పేపర్‌పై నేను చెప్పినట్టు రాసిస్తేనే వీధుల్లోకి రావాలి..

● పర్వతగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు




**తొలి అక్షరం/ పర్వతగిరి, అక్టోబర్ 25:** గ్రామపంచాయతీ సిబ్బంది ని గత కొద్ది నెలలుగా ఓ అధికారి గడగడలాడిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల లేక అధికారుల నిబంధనలా? రాష్ట్రంలో ఏ గ్రామపంచాయతీలో లేని నిబంధనలు ఈ గ్రామపంచాయతీ లొనే వర్తిస్తాయా ? ఆరోగ్యం బాగా లేఖనో, ఆర్థికపరమైన ఇబ్బంది వల్లనో ఒక్కరోజు గ్రామపంచాయతీ సిబ్బంది విధులకు గైహాజరైనందువల్ల 50 రూపాయల బాండ్ పేపర్ తెచ్చి నేను చెప్పినట్టు రాసిస్తేనే విధుల్లోకి తీసుకుంటా అనే సంఘటన ఈ గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పర్వతగిరి గ్రామపంచాయతీలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి సిబ్బంది. కరోనాకాలంలో వాళ్ల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎనలేని సేవలందించిన గ్రామపంచాయతీ సిబ్బంది తన ఆరోగ్యం బాగాలేకనో ఆర్థిక ఇబ్బందుల వల్లనో ఒకరోజు సెలవు తీసుకుంటే మళ్లీ విధులకు రావాలంటే 50 రూపాయల బాండ్ పేపర్ పై నేను చెప్పినట్టు గా రాసి ఇస్తేనే విధులకు రావాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తూ బాండ్ పేపర్ రాయించుకుంటున్నారు. ఇన్నేళ్లుగా పనిచేస్తున్నారు కానీ ఏ ఒక్క అధికారికి ఎలాంటి బాండ్ పేపర్లు రాసి ఇవ్వకున్నానే పనిచేశారు. కానీ ఇప్పుడు ఇలా బాండ్ పేపర్ రాసి పని చేయాలంటే ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఉద్యోగం ఉంటదో డిపోతుందని భయంతో పని చేయాల్సిన దుస్థితి పర్వతగిరి గ్రామపంచాయతీలో ఏర్పడింది. ఇప్పటివరకు ముగ్గురు గ్రామ పంచాయితీ సిబ్బందితో రాయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.**గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘును వివరణ కోరగా..** గతంలో తెల్ల పేపర్ పై వ్రాసి ఇచ్చారని, అయినా కూడా రెండు మూడు నెలలకు ఒకసారి విధులకు రాకుండా తప్పియడం జరుగుతుందని అందుకే భయం ఉండాలనే ఉద్దేశంతో బాండ్ పేపర్ల మీద వ్రాయించుకున్నట్లు చెప్పారు.

## డిప్యూటేషన్‌లో పంపిన ఉపాధ్యాయులను వెనక్కి తీసుకోవాలి

● టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్




**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 25:** డిప్యూటేషన్ లో పంపిన ఉపాధ్యాయులను వెనక్కి తీసుకోవాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పాఠశాలలో ఆయన మాట్లాడుతూ నర్సింహులపేట మండలంలో స్థానిక ఎంఈఓ కొన్ని ఉపాధ్యాయ సంఘాల సూచనలు చేసిన పరిగణలోకి తీసుకోకుండా డిప్యూటేషన్ లో పంపిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటేషన్ లో పంపించిన ఉపాధ్యాయులను వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థన పునర్ సమీక్షించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, యాకన్న, నరసింహరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను దూషించిన వ్యక్తి రిమాండ్..

**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్25:** ఇటీవలి అకేరు వాగునుండిఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని అడ్డుకున్న తహసీల్దార్ ను విధులకు ఆటంకం కలిగించి అకారణంగా దూషించిన వ్యక్తిని శుక్రవారం రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై చిర్ర రమేష్ బాబు వెల్లడించారు.మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన జెల్ల యాకయ్య నెల్లికుదురు తహసీల్దార్ సిబ్బంది ఇసుక ట్రాక్టర్ ఆపినందుకు వారితో అమర్యాద గా ప్రవర్తించి దూషించినందున వారి విధులకు ఆటంకం కలిగించినందుకు,స్థానిక తహసీల్దార్ కొడిచింతలరాజు పిర్యాదు మేరకు కేసు నమోదచేసియాకయ్య ను రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు.

## ఉద్యమకారుల మండల సహాయ కార్యదర్శిగా గఫార్ నియామకం



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 25:** పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామానికి చెందిన మహమ్మద్ గఫార్ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల సహాయ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా గఫార్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన ఛైర్మన్ చీమ శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటూ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా బాధ్యతగా నిర్వర్తిస్తానని అన్నారు.

## కొండంత దుఃఖంలో ఉన్న పరామర్శకు బయలుదేరిన డోర్నకల్ యువ నాయకుడు నూకల నరేష్ రెడ్డి తనయుడు అభినవ్ రెడ్డి



**తొలి అక్షరం/కురవి, అక్టోబర్ 25:** కురవి మండలం సూదనపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన నీలం నర్సయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు నాయకులు.

## బిక్షం కుటుంబానికి అండగా ఉంటాం..!!

**- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి...**

**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్25:** నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పయ్యావుల బిక్షం కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి హామీ ఇచ్చారు.నెల్లికుదురు మండలం మదనతుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రస్తుత నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పయావుల బిక్షం తండ్రి మల్లయ్య పదవరోజు (దశకర్మ )కు హాజరైనచిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగానివాళులుఅర్పించారు. కుటుంబం మనోధైర్యం కోల్పోకూడదని ధైర్యంగా ఉండాలని కోరారు.నివాళులు అర్పించిన వారిలోనెల్లికుదురు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పు జనార్ధన్ కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు కొక్కు జగ్జీవన్ కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి గుండబాక ప్రశాంత్ పాల్గొన్నారు.



# నిద్రావస్థలో వైద్యారోగ్యశాఖ

- ఏ ఒక్క చోటా సమయపాలన పాటించని ఏఎన్ఎంలు
- తాళాలు వేసి ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఏఎన్ఎంలు
- బయోమెట్రిక్ అటెండెన్స్‌కు మంగళం



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 25:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు నిర్లక్ష్యపు రోగం పట్టుకున్నది. ఏమాత్రం సమయపాలన పాటించకుండా నిద్రావస్థలో తూగుతున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాల్సిన సిబ్బంది, ఉదయం 11 గంటలైనా రావడం లేదన్న విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం విజిట్ చేయగా, ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు సందర్శించగా, ఎక్కడా ఏ ఒక్క అధికారి కానీ.. సిబ్బంది కానీ.. 9 గంటలకు విధులకు రాకపోవడం గమనార్హం. **మధ్యాహ్నమే దవాఖానాలకు తాళాలు...** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాలు కు ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని కొక్కిరేణి ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు పరిశీలించగా.. తాళం వేసి కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాల్సి ఉండగా.. ప్రతిరోజు మధ్యాహ్నమే తాళాలు వేసివెళ్లిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. **అటకెక్కిన బయోమెట్రిక్ అటెండెన్స్....** తెలంగాణ ప్రభుత్వంలో వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలనే ఉద్దేశంతో అన్ని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల్లో బయోమెట్రిక్ హాజరును ప్రవేశపెట్టారు. దీన్ని పర్యవేక్షణ కోసం కలెక్టరేట్‌లో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కార్యాలయంలో ఒకరిని నియమించారు. ప్రతి రోజూ డాక్టర్లు, ఇతర సిబ్బంది ఆసుపత్రికి చేరుకున్నాక బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉండేది. దాని ఆధారంగానే వారికి వేతనాలు సైతం ఇచ్చేవారు. కానీ.. కొన్ని నెలలుగా బయోమెట్రిక్ అటెండెన్స్ అటకెక్కింది.దీంతో వైద్యాధికారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతూ వస్తున్నది. వైద్యాధికారుల ఇష్టారాజ్యం గురించి డీఎంహెచ్‌వోకు తెలిసినా కూడా పట్టించుకోవడం లేదని తెలిసింది. బయోమెట్రిక్ హాజరుతో సంబంధం లేకుండా మ్యానువల్‌గా అందరికీ వేతనాలు ఇవ్వడం వెనుక మర్మమేమిటనేది తెలియాల్సి ఉంది. వైద్యాధికారుల నిర్లక్ష్యంతో వైద్యం కోసం వచ్చే జనాలు ప్రైవేటుకు తరలిపోతున్నారు. ముమ్మాటికీ ఇది వైద్యుల కారణంగానే జరుగుతున్నా.. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# పోలీస్ ఇమేజ్ మనం వేసుకునే యూనిఫామ్‌లో ప్రతిబింబించాలి

- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్





**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 25:** కురవి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అందులో భాగంగా ముందుగా పోలీస్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు.కురవి పోలీస్ స్టేషన్ ఆహ్లాద్దకరంగా, ప్రశాంతం గా పచ్చని చెట్లతో నిండి ఉంటుందని ఎస్పీ అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్లో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరించేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది యూనిఫామ్, నీట్ టర్న్ అవుట్, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడరు. పోలీసులు నిర్వహించే విధుల గురించి అడిగి తెలుసుకుని, సిబ్బంది సమస్యల గురించి అడిగి వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ నందు 5Sను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ సిబ్బంది రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. గంజాయి, గుట్కా గుడుంబా సరఫరా, గ్యాంబ్లింగ్ పై నిఘా ఉంచాలని అన్నారు. CCTNS అప్లికేషన్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, కమ్యూనిటీ పోలిసింగ్ మరియు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

# తొర్రూర్ టౌన్ ఫోటో అభ్యర్థుల జాబితాను చూపుతున్న కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్

- 28న ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు
- పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా విడుదల



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), అక్టోబర్ 25:** తొర్రూర్ డివిజన్ కేంద్రం లో ఉన్న వ్యాపార, వాణిజ్య వర్గాల సంస్థ ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఆసక్తి ఉన్న సభ్యులు నామినేషన్ లు సమర్పించినట్లు ఎన్నికల కన్వినర్ పంజాల ఉపేందర్ తెలిపారు. వివరాలు వెల్లడిస్తూ అధ్యక్ష పదవి కి 6గురు నామినేషన్ల ను వేసారని వీరు దారం ప్రసాద్, మచ్చ సురేష్,చలువాది సత్యనారాయణ, బిజ్జాల అనిల్,,బిజ్జాల అశోక్,బిజ్జాల శ్రీనివాస్ లు, ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హీరాధర్, బిజ్జాల వెంకటరమణ, చకిలేలా శోభన్ బాబు, కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్, వల్లపు మధు లు నామినేషన్ లు దాఖలు చేసారని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వినర్ పంజాల ఉపేందర్ కమిటీ సభ్యులు రావు,గోపారపు .నాగేశ్వర్ రావు, రేవూరి నర్సయ్య,,తోట శ్రీనివాస్, సంకటాల సోమేశ్వర్, మన్నూర్ ఉమా వజనేపల్లి అనిల్ కుమార్ లు తెలిపారు. 25వ తేదీ శుక్రవారం సాయంత్రం 4గం ల వరకు ఉపసంహరణ చేసుకోగా పోటీలో ఉన్న , బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించారు. **పోటీలో ఉన్న అభ్యర్థులు...** అధ్యక్షులు గా బిజ్జాల అశోక్ మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శులుగా చకిలేలా శోభన్ బాబు తల్లాడ హీరాధర్, కోశాధికారులుగా చిదురాల శ్రీనివాస్, వల్లపు మధు లు బరిలో ఉన్నారని, ఈ నెల 28 సోమవారం రోజున ఉదయం 7 గం ల నుండి ఎన్నికలు మధ్యాహ్నం 1 గం. వరకు ఎన్నికల నిర్వహించడం, 3గం. ల ఓట్ల లెక్కింపు, తదుపరి ఫలితాలప్రకటన చేస్తామని నిర్వహణ కమిటీ భాధ్యులు తెలిపారు



# ఘనంగా ఉప్పరపల్లి గ్రామ సిపిఎం పార్టీ మహాసభ

- మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ
- ఈసంపల్లి బాబు (సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి)




**తొలిఅక్షరం/చెన్నారావుపేట,అక్టోబర్25:** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో పార్టీ గ్రామ మహాసభ పరికి మధుకర్, ఏనుగుతల నరేష్,అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి..ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు మంతుర్తి ఐలయ్య జెండా ఆవిష్కరించారు.ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఈసంపల్లి బాబు మాట్లాడుతూ, భారతదేశంలో బిజెపి మరి అధికారంలోకి రావడం వల్ల ప్రజలు తీవ్రంగా కష్టాలను ఎదురుకుంటున్నారు,అని ఆర్ఎస్ఎస్ మనువాదుల సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలోఅశాంతి వుండే విధంగా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుంది అనిఆరోపించారు.బీజేపీ,ఆర్.ఎస్ ఎస్.ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్.ఎస్.ఎస్.ఆదేశాలు మేరకు మైనార్టీలపై బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయిస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆందోళనకర పరిస్థితులు విపరీతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మనిషి ఏం తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు.ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాల ను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారని విమర్శించారు.నూతన ఆర్థిక విధానాలతోదేశంలోసంక్షోభం ఏర్పడింది అని,మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు రాబోయే కాలంలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని ప్రజల్లోకి వెళ్ళాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీజిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, మండల కార్యదర్శి నవీన్ల స్వామి, మాదాసి యాకూబ్,మండల కమిటీ సభ్యులు మొగులోజు శారద,పార్టీ సభ్యులుచింతకింది వెంకన్న, కుక్కల రాజు,ఎండి యాకూబ్, మంకాల సాంబయ్య, గుళ్ళపల్లి బాబు, కుక్కల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాల కోసం రాలే.. అభివృద్ధి కోసం వచ్చాం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి..



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), అక్టోబర్ 25:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో నిధులు మంజూరు చేసి పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వి ఝాన్సీ రెడ్డి గారు.. మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసిందని, తాజాగా గ్రామాల అభివృద్ధికి సీఆర్ఆర్ నుండి రూ.22 కోట్లు, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టీఎఫ్ సీడీ నుండి రూ.5 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసం

- కేసు నమోదు చేసిన పోలీసులు



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 25:** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఓ యువకుడు డబ్బులు పోగొట్టుకున్నాడు. ఈ ఘటన నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పడమటి గూడెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి వేణు హైదరాబాద్లోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. తన సెల్ ఫోనుకు టెలిగ్రామ్ ద్వారా కంపెనీకి సంబంధించిన లింకు రావడంతో దానిని ఓపెన్ చేయగా తన అకౌంట్లో ఉన్న ఏడు లక్షల 69 వేల 360 రూపాయలు పెట్టుబడి పెట్టి మోసపోయాడు. మోసపోయిన అని తెలుసుకొని సైబర్ క్రైమ్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఒక లక్ష అయిదు వేల మూడు రూపాయలు హెూల్డ్ లో పెట్టగలిగారు. ఈ విషయంపై వేణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

# అంగన్వాడి స్కూల్స్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి గృహాలు తనిఖీ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్25:** నెల్లికుదురు మండల కేంద్రము లో ని తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ స్కూల్ ఎర్రబెల్లిగూడెం అంగన్వాడి స్కూల్స్, ప్రాథమికోన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మెరుగైన ఫలితాలు కోసం నిరంతరం మంచి విద్య ను అందించాలని టీచర్లు కు సూచించారు. చుట్టూ పరిసరాలు పరిశుభ్రతని నిర్వహించాలని, వేడి వేడి భోజనం విద్యార్థులకు అందించాలని, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

# డిసిసి వ్యాఖ్యానాలను ఖండించిన మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు..




**తొలి అక్షరం/మిర్యాలగూడ ప్రతినిధి, అక్టోబర్ 25:** స్థానిక బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం మిర్యాలగూడ నందు నిర్వహించిన మీడియా విలేకరుల సమావేశములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ వ్యాఖ్యానాలను బీ ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది.. నిన్న నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసన సభ్యులు అయిన గుంటకండ్ల జగదీష్ రెడ్డి పై మరియు ఇతర బీ ఆర్ ఎస్ మాజీ శాసన సభ్యుల పై అనుచిత వ్యాఖ్యానాలు చేయడ0 వెనకాల కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి హస్తం ఉన్నదని, ఇటువంటి ఆడంగి రాజకీయాలు చేయడం ద్వారా కోమటిరెడ్డి వెంకట రెడ్డి నీచ రాజకీయాలకు ఒడిగట్టడం సబబు కాదని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ఎత్తిపోతల పథకాలు తీసుకొచ్చి సాగు నీరు అందించడమే కాకుండా ఫ్లోరైడ్ మహమ్మరిని పూర్తిగా పారదోళడానికి తెలంగాణ ప్రదమ ముఖ్యమంత్రి మరియు నల్లగొండ జిల్లా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విస్మరించారనిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉద్దేశపూర్వకంగానే ప్రజల దృష్టిని మరలించడానికి తమ నాయకుల ద్వారా ప్రతిపక్ష పార్టీల నాయకులపై అసందర్భ అనుచిత వ్యాఖ్యానాలు చేయించి కాలం గడపాలని చూడడం విడ్డూరం. మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మిర్యాలగూడ లో చేసిన అభివృద్ధికి పోటీపడి ప్రజల మెప్పు పొందాల్సిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు చిల్లర రాజకీయాల ద్వారా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని వారి ఇటువంటి చర్యలను బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదాని ప్రజాక్షేత్రంలో పాలక పార్టీ యొక్క దిగజారుడు రాజకీయాలను ఎండగడతామని బీ ఆర్ ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమములో బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగోతు హాతీరాం నాయక్, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, ధీరావత్ రవి నాయక్ నాయకులు ధనావత్ ప్రకాష్ నాయక్, సచిన్ నాయక్, సాధినేని శ్రీనివాస రావు, మాలావత్ రవీందర్ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ధీరావత్ పాచ్చు నాయక్, మాలావత్ బాలశంకర్ నాయక్, వా0కుడోతు రవీందర్ నాయక్, దస్రు నాయక్, రమావత్ వినోద నాయక్, వా0కుడోతు రమేష్ నాయక్, రవి నాయక్, షేక్ ఫయాజ్, పున్నా నాయక్, రమేష్ నాయక్, ఏడుకొండలు, జెట్టి లింగయ్య, తలకొప్పుల సైదులు, చెన్నబోయిన వీరయ్య, కే. సైదులు మరియు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఆశ కార్యకర్తల సేవలు చిరస్మరణీయం

- కోవిడ్ లాంటి ఉద్రిక్త పరిస్థితిల్లో మీ సేవలు మరువలేనివి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆశ,ఏఎన్ఎంల పని ఒత్తిడి గుర్తించినం
- మీరు ప్రజా ఆరోగ్యం కోసం పనిచేయండి, నేను మీకు అండగా ఉంటా
- పశ్చిమ నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్25:** కరోనా లాంటి ఉద్రిక్త పరిస్థితిల్లో ప్రజల యోగక్షేమాలకు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం ల సేవలు చిరస్మరణీయం అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం వరంగల్ ఏంజిఏం దావఖన ఎదురుగా ఉన్న ఐఏంఏ హల్ లో ఆశ కార్యకర్తలకు రిజిస్టర్ లను పంపిణి చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీమతి లలిత దేవి గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆశ, ఏఎన్ఎం వారికీ వారి భాధ్యతలు వరకే ఉంచుతున్నామని గత పాలకులలాగా ఉపయోగించడం లేదని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 7 యుపిఎస్ లలో 99మంది ఆశ కార్యకర్తలు పనిచేస్తున్నారాని పనిబారం ఉన్నప్పటికీ అన్నివేళలా ప్రజలకు అండగా ఉంటున్నారని అభినందించారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజారోగ్యములో పనిచేసే వారికీ ప్రత్యేక గుర్తింపు, సమూచిత స్థానం కల్పిస్తున్నాం.ఎవరో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరోజు 18 గంటలు నిరంతరం శ్రమిస్తూ ఉన్నారు. ముఖ్యమంత్రి కి రాష్ట్ర అభివృద్ధి పట్ల పూర్తి స్థాయిలో అవగాహనతో పనిచేస్తున్నారని గత ప్రభుత్వం విధానాల వలన నేడు నెలకి వేల కోట్ల వడ్డీ కట్టాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు.ఆర్థిక పరమైన ఏటువంటి పనులైనా ఆర్థిక శాఖ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.ఎంతో గౌరవం ఉన్న ఆశ కార్యాకర్తలు, ఏఎన్ఎం లు బాధ్యత మరువకూదని పనిపై అలసత్వం వహించకూడదని కోరారు.జీతాలు రావడం లేదని మీ తరపున నేను అసెంబ్లీలో ప్రస్థావించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి విడుదల చేసిన విషయం గుర్తు చేశారు.ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు కలిసి కట్టుగా పనిచేద్దామని అన్నారు.గతంలో ఆశ కార్యకర్తలు,సొంత కొనుకొచ్చే విధానం రద్దు చేస్తూ గౌరవ వేతనం చెల్లిస్తూనే రిజిస్టర్ తదితర అంశాలపై ప్రభుత్వమే నిధులు సమకూర్చుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి పండుగ తర్వాత ప్రకటించబోతున్న ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన ఆశ, ఏఎన్ఎం వర్కర్లకు అవకాశం కల్పిస్తామని తెలియజేశారు.తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గౌరవ వేతనాలు, రిజిస్టర్ ల ఖర్చులు,పనిబారం పట్ల స్పందించిన సందర్భంగా ఆశ కార్యకర్తలు ఏఎన్ఎంలు ఎమ్మెల్యేగాని ప్రత్యేకంగా సన్మానించుకొని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూర వెంకట్,ఐఎన్టియూసి అనుబంధ సంఘం ఆశ వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు మైమురద,ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో నూతన నిర్మాణం చేస్తున్నా రైస్ మిల్లు నిర్మాణం వెంటనే నిలిపివేయాలి

- ఆర్టిఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారాబత్తుల అనంతచారి



**తొలి అక్షరం/మిర్యాలగూడ ప్రతినిధి,అక్టోబర్ 25:** వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం లో నూతనంగా నిర్మాణం చేస్తున్నా రైస్ మిల్లు అనుమతులు గ్రామ పంచాయతీ కార్యదర్శి నిలిపి వేయాలి, ఇప్పుడు ఉన్న మిల్లుల నుండి వచ్చే దుమ్ము ధూళి పొగ వల్ల శెట్టిపాలెం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, దుమ్ము ధూళి బూడిద తో వాతావరణం కాలుష్యం అయితుంది, మిల్లుల నుండి వచ్చే వ్యర్థలు పంట కాల్వ లలో కలిసి పంటలు సరిగా పండడం లేదు, వాగులో ఆ వ్యర్థలు కలిసిన నీళ్లు మూగ జీవాలు తాగి చాలా పశువులు గోర్లు మేకలు చనిపోతున్నాయి అనారోగ్య బారిన పడుతున్నాయి, మిల్లుల నుండి వచ్చే పొగ పీల్చుకొవడం వల్ల శ్వాస కోశా వ్యాధులు వస్తున్నాయి, రోడ్డు మీద పోయే వాహనదరుల కన్లలో బూడిద పడడం వల్ల చాలా ప్రమాదలు జరుగుతున్నాయి కావున ఆ మిల్లు ఎవరు అనుమతులు ఇచ్చిన పెద్ద ఎత్తున నిరసన చేయడం జరుగుతుంది, జిల్లా కలెక్టర్ గారు మీరు కూడా వెంటనే స్పందించి అనుమతులు నిలిపి వేయగలరు అని కోరుకుంటున్నాను,

# దేహాదారుడ్య దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు కీలకం

- వరంగల్ జిల్లా ఖ్యాతి మరింత పెంచేలా ప్రతిభ కనబర్చాలి
- ప్రతిభవంతులకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్25:** సగటు మనిషి మానసిక ఉల్లాసంలో,జీవన ఆరోగ్య ప్రమాణంలో క్రీడలు కీలకమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం హనంకొండలోని జవహర్ నెహ్రు స్టేడియంలో స్కూల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో పూర్వ వరంగల్ జిల్లా పాఠశాల అండర్ -19 బాల బాలికల జిల్లా స్థాయి పోటిల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాలను ప్రారంభించారు. క్రీడాల్లో ఎంతో ఉత్సహంగా పాల్గొనడానికి జిల్లా నలుములల నుంచి వచ్చిన ప్రతి విద్యార్థి నిర్దేశిత లక్ష్యం ఎంచుకోవాలని అన్నారు.జిల్లా స్థాయి, రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాల్లో మీకు ఉన్న ప్రతిభను ప్రదర్శించాలని కోరారు.మీ ప్రతిభకు ప్రభుత్వ పరమైన సహాయా సహకారాలు అందించే బాధ్యత నాది అని విద్యార్థులకు ఎమ్మెల్యే నాయిని భరోసా కల్పించారు.ఇటీవలే అంతర్జాతీయ చెస్ చాంపియన్ షిప్ లో దేశ పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన హనుమకొండ యువకుడు అర్జున్ కుమార్ ని ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకుని వేల్లి రూ.25లక్షల ప్రోత్సహకాన్ని ప్రభుత్వం తరపున అందించిన విషయాన్నీ క్రీడాకారులకు గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే నాయిని.క్రీడాలా ద్వారా వారి జీవితాల్లో కూడా మార్పు రావాలని కోరుకున్నారు. జిల్లా స్థాయి లో గెలిచి, రాష్ట్ర దేశ స్థాయిలో మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు.అనంతరం కబడ్డీ క్రీడా కారులను పరిచయం చేసుకుని టాస్ వేశారు.సరదాగా కబడ్డీ అట ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరికచిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్, హనుమకొండ డివైఎస్ఓ అశోక్ కుమార్, హనుమకొండ డిఐఈఓ గోపాల్,వరంగల్ డిఐఈఓ శ్రీధర్ సుమన్, ప్రిన్సిపాల్ శర్మ్రి,నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్, హనుమకొండ జిల్లా పిటీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,ఓలంపిక్ అసోసియేషన్ ట్రెజరర్ శ్యామ్ ప్రసాద్, ఎల్బి కాలేజీ పిడి ప్రభాకర్,ఏ వివి పిడీ గోపి, ఉమ్మడి జిల్లా పిటి, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో ఆయిల్ పామ్ సాగు పెంచాలి

- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జీనుగు మరియన్న



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్25:** నెల్లికుదురు మండలంలోని ఎర్రబెల్లిగూడెం, కాచికల్, మేచరాజుపల్లి గ్రామాల రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన చేస్తూ,వరి నుండి పంటమార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలని,మార్కెట్ డిమాండ్ వున్న అన్ని ఉద్యాన పంటలు సాగు చేయాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జీనుగు మరియన్న కోరారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలని, కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పి. కిషన్ రావు, పి. దేవేందర్ రావు, మనోహర్, పి. సత్యనారాయణరావు, ఎల్లా గౌడ్, జి. అశోక్, జి. రవీందర్ రెడ్డి,ఉద్యాన అధికారి ఏజే శాంతి ప్రియదర్శిని,టి.జి.ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జి రాములు, ఫీల్డ్ అధికారులు మమత, వెంకట్, అనిల్ మరియు బిందు సేద్య ప్రతినిదులు అశోక్, ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

# ఘనంగా పరమేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుక

- పాల్గొన్న పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి




**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, అక్టోబర్ 25:** ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన వేడుకలో వారిని కలిసి శాలువా తో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మండల అధ్య క్షులు కర్రె రాజేష్, కాంగ్రెస్ నాయకులు ఏనుగు జలెందర్ రెడ్డి,కొల్తూరి సాయి, రాజు గౌడ్, సాయి రెడ్డి, ఇస్తాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్లలో డీఎల్పీఓ పర్యటన



**తొలి అక్షరం/రామగిరి:అక్టోబర్ 25:** రామగిరి మండలం కల్వచెర్ల గ్రామంలో మంథని డీఎల్పీఓ కొమ్మెర.సతీష్ శుక్రవారం పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వాహన సరిగ్గా ఉండాలని ఆదేశించారు. గ్రామంలోని కంపోస్ట్ ఎరువు కొరకు నిర్మించిన సెగ్రేషన్ షెడ్డు పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. నవంబర్ నెల ఆఖరిలోగా ఇంటి పన్ను వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్సులు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు.

# ప్రతీ ఒక్కరు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**తొలి అక్షరం/రామగిరి:అక్టోబర్ 25:** శుక్రవారం చందనాపూర్ లో ఈజిఎస్ గ్రామ సభ నిర్వహించి రాబోయే 2025-26 సం.నికి గాను పనులను గుర్తించడం జరిగింది.గ్రామములో జాబుకార్డ్ ఉన్న ప్రతీ ఒక్కరు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.గ్రామ పంచాయతీ పరిధిలో ఉమ్మడి పనులు అనగా ఎస్టి వర్క్స ,ఊట కుంటలో పూడిక తీయుట, చెక్ డ్యామ్స్ మరియు డగౌట్ పాండ్ లో పూడిక తీయుట ఫీడర్ కాలువ పూడిక తీయుట, మైనర్ ఇరిగేషన్ కాలువ పూడిక తీయట మరియు వ్యక్తగత పనులను అనగా రైతుల పొలాలల్లో ఊటకుంటలో పూడిక తీయుట,నాడెపు కంపోస్ట్ పిట్,పశువుల పాకలు,కోళ్ల ఫారం,హార్టికల్చర్ లో భాగముగా రైతుల పొలాలాల్లో పళ్ళతోటల పెంపకం, ఇళ్లల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్ట వచ్చని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శైలజరాణి,ఈసీ లక్ష్మణ్,టిఎ అఖిల,పంచాయతీ కార్యదర్శి , ఎఫ్ఎ జహంగీర్,మేట్స్,మరియు జీపీ సిబ్బంది మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ వాహనాలు వేలం వేయనున్న ఎక్సైజ్ శాఖ

**తొలి అక్షరం/మంథని: అక్టోబర్ 25:** డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ,కరీంనగర్ ఆదేశం మేరకు జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి పెద్దపల్లి అధ్వర్యంలో ఈ నెల 29 న ఉదయం 11: 00 గంటల కు ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ మంథని నందు వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడ్డ వాహనాలను వేలం వేయడం జరుగుతుంది. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనగలరు. ఇతర వివరాల కోసం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ మంథని నందు సంప్రదించ గలరని ప్రొహిబిషన్,ఎక్సైజ్ సీఐ రాకేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

